# Telugu Paper - I

Time : $2\frac{1}{2}$ Hours ] **PARTS – A & B** [ Max. Marks : 50

***Instructions :***

1. Answer the questions under **PART - A** on a separate answer book.
2. Write the answers to the questions under **PART - B** on the question paper itself.

**Time : 2 Hrs. ]** **PART - A** **[ Marks : 30**

**I.** ఈ క్రింది పద్యాలలో <u>ఒక దానికి</u> ప్రతిపదార్థం వ్రాయండి. 4

1. అతఁ డట్లౌషధహీనుఁడై నిజపురీయాత్రామితశ్లోతుకో
ద్ధతిఁ బోవన్ సపదిస్ఫుటార్తిఁ జరణద్వంద్వంబు రాకుండినన్
మతిఁజింతించుచు నవ్విధం బెఱిగి హా! నన్నిట్లు దైవంబ! తె
చ్చితె యీ ఘోరవన ప్రదేశమునకున్ సిద్ధాపదేశంబునన్.

2. కానుగుచెట్ల నీడల నొకానొక స్వప్నపుసెజ్జ మీద ని
ద్రాణత హాయి గొల్పగ సదాశయనింపగ నీ మహాంధకా
రాన మనస్సు శాంతిగొనె రాను భవత్ కమనీయ కాంతి సౌ
ధానకు నన్ను పిల్వకుము తన్వి ! విభావిభవాభిరామమై.

**II.** ఈ క్రింది పద్యాలలో <u>ఒక దానికి</u> భావం వ్రాయండి. 2

3. జ్వలనంబు వాయువశమునఁ
దొలఁగుడు జీవనము మాకు దొరకొను గృచ్ఛ్రం
బుల సంశయయుత కార్యం
బులు గర్తవ్యములు నియతములు వర్ష్యమ్ముల్

4. వెచ్చదనములేని వెర్రిదీపమ్ముల
పెట్టదలచె దేల పిచ్చిదాన ?
వర్షధార వోలె వచ్చు చీకట్లలో
మట్టిదివ్వె నిలుచుమాట కల్ల.

**III.** ఎ. ఈ క్రింది వానిలో <u>ఒక దానికి</u> అర్థ సందర్భం వ్రాయండి. 2

5. కూడు తినెడి కాడ కులభేదమేలకో.

6. గోపనివహంబుద్వేగమొందెన్మదిన్.

బి. ఈ క్రింది వానిలో <u>ఒక దానికి</u> అర్థ సందర్భం వ్రాయండి. 2

7. కాని యిది అతని కంతగా నచ్చలేదు.

8. ఆయన సత్యకాలంవాడు. పరమ సాత్త్వికుడు.

**IV.** ఈ క్రింది వానిలో ఒక పద్యాన్ని పాదభంగం లేకుండా పూరించండి. 2

9. ఎవరో మోక్షమునిచ్చువారలని .........................
బుట్టి లేఁడెవ్వడున్.

10. అన్నువు లేదు .................. విక్రమింపుడీ.

**V.** ఈ క్రింది వానిలో రెండింటికి పదివాక్యాలకు మించకుండా సమాధానాలు వ్రాయండి. $2 \times 4 = 8$

11. దాశరథి కవి చీకట్లను ఏయే వస్తువులతో పోల్చాడు ?

12. మహావర్షం విస్తరించిన విధానాన్ని కవి ఎట్లా వర్ణించాడు?

13. హిమాలయ పర్వతాన్ని గురించి ప్రవరుడు ఏమనుకున్నాడు ?

**VI.** ఈ క్రింది ప్రశ్నలలో రెండింటికి పదివాక్యాలకు మించకుండా సమాధానాలు వ్రాయండి. $2 \times 4 = 8$

14. 'అంపకాలు' పాఠ్యంలో చిట్టి మనస్తత్వాన్ని వివరించండి.

15. కేవలం సప్తాహాలవల్ల సమస్యలు ఎందుకు పరిష్కారం కావు ?

16. అంబేద్కర్ ఆరాధ్య దేవతలను గూర్చి తెలపండి.

**VII.** ఈ క్రింది ప్రక్రియలలో ఒకదానిని గురించి తెల్పండి. 2

17. గల్పిక      18. పీఠిక

Time : $\frac{1}{2}$ Hour ]

**PART - B**

[Max. Marks : 20

**I.** ఈ క్రింది పద్య పాఠ్యాంశ రచయితలలో ఒకరిని గురించి రెండు వాక్యాలలో వ్రాయండి. 1

1. ప్రవరుని స్వగతం
2. సందేశం

**II.** ఈ క్రింది గద్య పాఠ్యాంశ రచయితలలో ఒకరిని గురించి రెండు వాక్యాలలో వ్రాయండి. 1

3. చేనేత దృక్పథం
4. రంగస్థలంపై సమయస్ఫూర్తి

**III.** ఈ క్రింది పద్య పాఠ్యాంశాలలో ఒకదానికి నేపథ్యం వ్రాయండి. 1

5. ఓరుగల్లు
6. మాతృవేదన

**IV.** ఈ క్రింది గద్య పాఠ్యాంశాలలో ఒకదానికి నేపథ్యం వ్రాయండి. 1

7. బొండుమల్లెలు
8. అంబేద్కర్ వ్యక్తిత్వం

**V.** ఈ క్రింది పాత్రలలో ఒకదాని స్వభావం తెలపండి. 1

9. వంకాయలమ్మే మనిషి
10. జంఘాలశాస్త్రి

**VI.** ఈ క్రింది వానిలో ఒకదానికి పర్యాయపదాలను వ్రాయండి. 1

11. ఉదకము
12. మృదువు

**VII.** ఈ క్రింది వానిలో ఒకదానికి వ్యుత్పత్త్యర్థం వ్రాయండి. 1

13. జ్వలనము
14. పినాకపాణి

**VIII.** ఈ క్రింది వానిలో ఒకదానికి అర్థం వ్రాయండి. 1

15. కులాయము
16. సౌరభము

**IX.** ఈ క్రింది వానిలో ఒకదానికి నానార్థాలు వ్రాయండి. 1

17. శ్రీ
18. అంబకము

**X.** ఈ క్రింది వానిలో ఒక విగ్రహ వాక్యాన్ని సమాసంగా కూర్చండి. 1

19. దయ అనెడి వర్షం
20. దినము, దినము

**XI.** ఈ క్రింది వానిలో ఒక సమాసానికి ఉదాహరణ వ్రాయండి. 1

21. ద్వంద్వము
22. ద్విగువు

**XII.** ఈ క్రింది వానిలో ఒకదానికి సంధి విడదీసి వ్రాయండి. 1

23. మొట్టమొదటి
24. పయోధి

**XIII.** ఈ క్రింది వానిలో ఒకదానికి సంధికార్యం వ్రాయండి. 1

25. చీకటిల్లు
26. ఏకైక

**XIV.** ఈ క్రింది వానిలో ఒక దానికి వికృతి రూపం వ్రాయండి. 1

27. తీరము
28. ఆశ

**XV.** ఈ క్రింది వానిలో ఒకదానికి ప్రకృతి రూపం వ్రాయండి. 1

29. కంబము
30. దెస

**XVI.** ఈ క్రింది పద్యపాదానికి గురు లఘువులు గుర్తించి గణ విభజన చేయండి. 1

31. బలయుతుఁడైన వేళ నిజబంధుఁడు తోడ్పడుఁగాని యాతఁడే

**XVII.** ఈ క్రింది వానిలో ఒక పద్యానికి లక్షణం వ్రాయండి. 2

32. కందము
33. ఉత్పలమాల

**XVIII.** ఈ క్రింది పద్యపాదాలలో గల అలంకారాన్ని గుర్తించండి. 1

34. నల్లకల్వలవోలె ఉల్లసిల్లెడు నిరుల్
కాసారములలోన గ్రాలుగాత
..........................................

**XIX.** ఈ క్రింది వానిలో ఒక అలంకారానికి లక్షణం వ్రాయండి. 1

35. రూపకం
36. అర్థాంతరన్యాసం